# విలాసరావు వింతచర్యలు.

డాక్టర్. అయిః వరపు వెంకట్రావు.

క్రిందటినెల వ్యాసంలో మావిలాసరావు ఎడ్యుకేషన్ గురించి చెప్పడంమరచేను. మావాడు బి. ఎ. గాడ్యుయేటు, నిరుద్యోగసమస్య అనే ప్రవాహంలోపడి బి. ఎలు ఎం ఏలు కొట్టుకుని పోతున్న ఈరోజులలో ఏడ్డవరు చూస్తారు. కాని వాడికి ఆవిచారం కాసింతాలేదు. ఎవ్వర్ లాఫిం గు అండు డోంటు కేరు మాస్టరు (ever laughing & don't care master) ఎంచేతంటే పి త్రార్జితంమాత్రం) బాగావుంది. వాడికాలేజీ కెరియర్ లో జరిగిన వింతలు అప్పుడప్పుడు చెబుతూవుంటాడు. (ఇహను రాబోయేవూడు ప్రహసనాలుకూడా వాడివింతచర్యలే.)

అది స్టూడెంట్సులాడ్జి. ఒకవేపు ఒకబల్లచుట్టు కుర్చీలు. ఒకమూలని బీడీసిగరెట్టు పీకలు. టిన్నిను బ్యాట్లు. కోటుస్టాండు దాన్ని రెండుసూట్లు ఒకప్రక్క చత్తకాగితాలు టేబిలుమీద లైటు ఇంకా యేవేవోవుంటాయి. టైము 2 గంటల ప్రాంతం. విలాసరావూ, ఆలేజి శంకరరావు ప్రకాశం.

విలాస:-Maid సర్వెంటువెళ్లి రమారమి ఒకగంట అవవచ్చింది. ఇంకా తేలేదు. టిఫెన్_ చాలాదాహంగావుంది. Let me take some fresh water (అని మంచినీరు త్రాగును.)

శంకర్:-ఒరే! ఈవాళ మ్యాటనీ పోకి వెడదా మేమిటిరా ?

విలా:-కథేమిటి ? ఏమీ తెలీకుండా ఎందుకు వెళ్ళడం. పేపరు తెచ్చావా ?

శం:-లేదుకాని హీరో నవీనచంద్ర హీరోయిను పద్మ కథ Red Lion. చాలాబాగుంటుందట. గొప్పఫిల్మట.

విలా:-ఏమిటిరా దీనిగొప్ప ? ప్లాటేమైనా తెలుసునా ?

శం:-ప్లాటు బాగానేవుందిట. ఏదేనాప్లాటు తెలిసి వెడితే దానిబ్యూటీ ఏమిటి.

విలా:-సరే అయితే ఒకచూపు చూద్దాం కాని రెండోదగ్గిర ఏదోటాకీఅని విన్నాను. ఏక్టర్లు ఫైరీ బిల్ మోరియాలట. వాళ్ళు గొప్ప కామికల్ persons.

శంక:-రెండూ చూద్దాం ఏనా పాటా_కాని చెప్పడం మరచేను రామేజీయొక్క సంగతిపూర్తిగా మారిపోయిందిరా—అందులోకి one month బట్టి ఏమీ బాగులేదు.

విలా:-అవునుకాని వీడు అటువంటి మనిషి కాడుగదా ఏమిటి సంగతి యిలామారిపోడానికి.

శంక:-మొన్నటినుంచి మరీనూతనంగావుంది. వాడివ్యాపారం. ఇదంతాచూస్తే ఏదో ఎక్కడో వున్నట్టుంది.

విలా:-అయితే అదేదో ఎవరో కూపీతీశావాలేదా ? మన కాలేజీలో "గులాబ్ జామ్ కాదుగద?

శంక:—కాదురా - వీడు కాలేజీలోకూడా inattentive గా వుంటాడు. ఎవరివైపూచూడడూ. ఇదేదో పై బాపతే. (తెరలో విలాస్ విలాస్).

విలాస్:-మాటలోనే వచ్చేడు-నూరేళ్ళాయుర్దాయం. Come on friends. శాస్త్రికూడా వచ్చినట్టుందే ! శాస్త్రి! ఇక్కడికివస్తే నీస్టడీస్ పాడయిపోతాయేమొ.

శాస్త్రి:—మరేం ఫరవాలేదురా. (తెరలో బాబా! బాబూ!)

విలాస:-ఎవరది? మరచేను. కాపది కాబోసు టిఫిన్ తెచ్చింది (వెళ్లి తెచ్చుకొనును) పాడుముండ తిన్నగా చూసిందకాదు. దీనికేంగావాలి. దీనినిండా వెంట్రుక్కే ఛీ-ఛీ-ఛండాలం.

ఇంచేతే మన వెంకటాచలం ప్లేటుత్రిప్పడానికి కారణం.

శం:- కాని ఒరే! సర్వెంటు మెయిడ్సు కొన్ని కొన్ని విషయాల్లో చాలాసహాయకారులుగా ఉంటారుసుమా You see especialey they are the real sourses through which real love develops between a sex.

రామ్:-(తనలో) అవునవును మరచేను. మన కాపదానిద్వారా లెటరు పంపితే బాగుండును (అని వేలుకరుచుకొనును)

విలా:- మరి టిఫిక్ కానిండి.

రామ్:- excuse me నే నిప్పుడే తీసుకొచ్చాను.

విలా:- ఏడిశావు-నిద్యోగం చెయ్యకతీసుకో శాస్త్రి నుద్ధన్నైదీకం వాడికి ఫరవాలేదు.

శం:- ఇంతడబ్బు పాడుచేసేకంటె బేడడబ్బులతో కాఫీ ఉపమాకూడా చేసుకోవచ్చే—

శాస్త్రి:- ఏడిశావు మహా ఆర్థికవ్యక్తి బాగ మాట్లాడుతావు—(టిఫెన్ తీసుకుందురు.)

విలాస:- రామ్‌జీ ! ఏమిరా 5, 6 రోజుల బట్టి నీప్రవర్తన బాగులేదేమి ? మైండ్ చూస్తే అదర్ వైజుగా ఎంగేజిఅయినట్టుందే. ఏదో మాకూ చెప్పకూడదూ విని సంతోషిస్తాము.

రామ్‌జీ- ఏమీ లేదురా. ఎవరిమీద మనసు నిలిపితే ఎవరూరు కుంటారు మీాపిచ్చేకాని.

శా:- వీడు చెప్పడురా కాని వీడిది మనకెందుకు అక్కరమాలిన గోల.

శంక:- శాస్త్రికూడా వీడితో ఏకమయ్యాడు. కాని మనకెందుకులే ఈగోల.

విలా:- ఈపూళ్ళోకి ఎవరో గొప్ప మెస్ట్రోలిజర్ వచ్చేడట రామ్‌జీ నీచెయ్యి చూపించుకోరా.

రామ్:- నువ్వు చూపించుకున్నావా లేదా ?

విలాస్:- నాతర్వాతేమిరారు. కానిమనశాస్త్రి కంటె రెండింటిలో తక్కువ రెండింటిలో ఎక్కువ

రామ్:- ఆరెండేమిటో చెపుదూ చంపక.

శంక:- నాకు తెలిసిందిలే, పాటలోను జోస్యంలోను తక్కువ. భయంలోను దగాలోను ఎక్కువ.

విలా:- Exactly ! వీడికి ఆఖరి రెండూ లేవు వాడికున్నాయి.

శంక:- అయితే సాయింత్రం ప్రొఫెసరుగారికి జోస్యం చెప్పించాలి. మనశాస్త్రిచేత వాడిని మాడిపించాలి.

రామ్:- బైదిబై మనకి మధ్యాహ్నం మూాడు కీరీడ్లు లీవ్ కే. అంచేత శాస్త్రిగారి గానాబజానా.

శంక:- ఐకంకర్.

విలా:- ఐ సెట్లింగ్.

శాస్త్రి- పాడతానుగాని, టోను సర్దుకునేలోపు మరెవరేనా పాడండి. రామ్‌జీ ఏదీనీప్లేటు.

రామ్‌జీ- నాది Ever ready battery ఊకు పూడ వండమ్మలారా పాట)

విలా:- అహాహా! ఏమిపాటరా వీడికి గానగార్ధభ అనిటైటిల్ తో బహూకరించేంపుచ్చుకోరా

రా:- Pocket it

శాస్త్రి:- కాంతరో ! నిన్ను చూడగనె
కామితముల్ ఫలియించె నచునే
కాంతముతోడు తన్మదిని
కాంతులు గల్గెదు నిన్ను గూడగా
శాంతము లేదు నేలనో?
సౌఖ్యము జూడగ సంతియేగనా
పంతము వీడి నాపయిన
ప్రాజ్ఞత జూపవెయో మనోహరి! "

రామ్-చాలాబాగుందిరా. ఇది యేరాగంరా బాగా తెలియలేదు.

విలా-ఈపద్యం రామ్‌జీ విరహానికి బాగా ట్యాలి అయింది. ఇది శాస్త్రికి పేటెంటయిన సావేరి.

రామ్-నాకు టవున్‌లో అర్జంటు పనుంది. వెళ్లాలిరా. శాస్త్రి నువ్వు బీదికి వెళ్ళేటప్పుడు ఒకకేక వేస్తే వస్తాను Good bye to you all (అని పోవును.)

విలా:-అఃదరివంతు Good bey. వీడికి అవ నితప్ప అర్జంటు పనేమిటి వీడిశార్ధం

శాస్త్రి ఒరేయి పరీక్షలుదగ్గరికి వస్తూన్నాయి ఏదేనా చదువుకుందాముర. ఎంతసేపీ హస్యం

విలా:-మహా చదవేవాడికేనా చెల్లదురా- అవును బుద్ధిమంతుడివి ఏమేనా చేస్తావు-

శంక-(ఒకజర్నలుచూస్తూ) ఒరే! ఈవింతపత్రిక విన్నారా? ఇది గాలివాన పత్రికట ఇది చాలా విట్టీగా రాసేడురా అధరు-

శాస్త్రి:-చదువుఏదా రెండుటాఫిక్సు నేవింటాను.

శంక:-(చదువును) "ప్రకటనలు" మోటారువేగముగల సైకిలు. అతిచౌక, మహాచౌక, చచ్చుచౌక, ఖర్చు తక్కువ, వేగమెక్కువ. కాలకర్మవశమున దీని పెడల్ గొలుసు వగైరాలు పోయిన నేమాయె, దీనిగంట ఏనుగుగంటను మించినదని అనేక భావకవులు పొగడినారు. దీనివేగము సిద్ధించుటకు దీనిని మోటారుపైని డితమరుకూడ ప్రక్కని దయచేయుడు. ప్రత్యక్షముగా తమకే తెలియును. దీనివెల 99-15-11 మాత్రమే చిరునామా- రామలక్ష్మణ భరతశత్రుఘ్నతి సన్సు, దండక.

విలాస:-ఏమిఏట్టీగా వుందిరా- ఎవడురా ఈ అధరు మొహలు చదువు.

శంక:-అధరుపేరు రాయలేదుగాని "2వ సం॥ Reg No. 0001 చందా సాలుకి 8 నిముషములుమాత్రమే. సంపాదకుడు- ఆకాశరామన్న, తురుమ్కపురం.

శాస్త్రి:- (నవ్వుచు) ఏమి బలేగావుందిరా యీఎడ్రెసు.

శంక:- ఇక్కడేదో యింగ్లీషుని రాసేడు- "Do you want to become a leader of men?" Say so! Then use our alaractive scent "సమ్మోహనం" Thousands will unconciously follow you even if you walk with our scented hand-ker-chief hidden in your inner pocket- N. B. I further insist to your knowledge that this will make you a leader of women also.

Address:—Same Name co- Tokio "Tel Address" Sammohanam.

శాస్త్రి:-అస్తమానూ ఇదే బాతాఖానీరా ఒక్కమాటు చదువక్కరలేదు? నువమిక్కడికి ఎందుకొచ్చామో ఆలోచించుకోఅక్కరలేదూ? మరి fullstop పెట్టండి ఈహాస్యానికి. సబ్జెక్టు తెలియకపోయినా ఏబుక్కులో ఎన్నిపేజీలున్నాయో తెలియకపోతే నవ్వుతారు.

శంక:-అప్పురా! ఎంతలెక్చరు ఇచ్చావురా ఇక్కడ ఏదోమంచి టాపిక్కుంది చదవసియ్యంపోదాం.

విలా:-అదేదోకానీ వీడు తొందరపడుతున్నాడు.

శంక:-కాంట్రెసెప్టివ్" అయ్యా మీరధిక సంతానమునకు వగవనేల. ఋతుకట్టులు పద్ధతుల అవలంభింపనేల మామహాంకాళీ తాయత్తు

నుధరింపుకు. ధరించువిధం- యీతాయత్తులు రెండున్నూ భార్యాభర్తలిద్దరు ధరించి ఆదినము మొదలు చెరియొకగదిలోను దీనితో పంపబడిన మంత్రమును పఠిస్తూ నిద్రించవలెను. మరి ఎన్నటికిని సంతానబాధ కలుగనేరదు. ఉతాయత్తులు 2-4-0 పోస్టేజీ పోస్టువారిదే.

మహాంకాళీ దివ్యమందిరం, నీలగిరికొండలు.

విలాస:-ఏమిరా నీడిహాస్యరసం ఏమిబలేగా ఉంది వీడీ విట్ కి వండర్ ఫుల్ పవర్సు వచ్చాయిరా.

శంక:-మరొక్కటుంది అది చదివేసి పోదాం

శాస్త్రి Excuse me (అని నవ్వును.)

శాస్త్రి:-(విసుగుతో) అదేదోకాని బాబూ వేగం.

విలా:-ఏదీ నన్ను చూడనీ నేనుచదువుతాను

శంక:-చూడరా ఇది (అని యిచ్చును.)

స శే ష ం.

# కమల.

డాక్టర్. యర్రింశెట్టి సత్యనారాయణమూర్తి.

ఆమె చక్కనిచుక్క. ఆపద్మపత్రాలవంటి నేత్రాలు—తుమ్మెద రెక్కల్లాంటి శిరోజాలు. ఆమె అపూర్వసౌందర్యాన్ని చాటుతున్నై. ఆమె ముఖారవిందం నిర్మలంగా సహజహేమచ్ఛాయ లీనుతూవుంది. పేస్ పౌడరు, క్రీం పూతలేమీ లేక పోవడంచేత ఆమె కోలముఖంలో, తమల పాకులకంటే కూడా మృధులంగా వున్నట్టున్నాయీ నున్నటిచెక్కిళ్ళు. ఆమె కనుబొమలు కొట్టొచ్చినట్టు కనబడుతుంటాయి. నున్నటి విశాలమైన ఫాలాన్ని తుమ్మెదరెక్కల్లాంటి ముంగురులు ముద్దెట్టుకుంటున్నట్టున్నై. ఆమె కంఠస్వరంలో మాధుర్యం పుట్టిపడుతోంటుంది. ఆమెకు యుక్తవయసువచ్చే కొద్దీ తేజః పూర్ణమైన ఆమె సౌందర్యకాంతిపుంజాలు చాలామంది విద్యార్థుల్ని ఆకర్షిస్తున్నాయి. కాని ఆమె సుకుమారజీవితం సంఘసంస్కార దంష్ట్రిల్లోపడి విషాదాంతమైయింది.

రాఘవరావు పూర్వాచారపరాయణుడు ఉభయభాషాప్రవీణ కాకపోయినా పంచకావ్యాలక్షుణ్ణంగా చదివి మంచిజ్ఞానం సంపాదించేడు. కనుకనే ఆపండితకేసరి దగ్గరకే కవిమ్మన్యులు సమీపించరు. ఆయనకు కమల ఒక్కర్తేసంతానం తల్లిదండ్రుల కామెయెంతో ముద్దు. కమలకు అయిదేండ్లవయసులోనే వివాహమయింది. తొమ్మిదవయేడు ప్రవేశించేసరికి ఆమె దురదృష్టవశాత్తు భర్తపరలోకగతుడయ్యేడు. పాపం! ఆమెకు ఎప్పుడు పరిణయమయిందో, ఎప్పుడు వైధవ్యం సంభవించిందో సరీగా తెలీనేతెలీదు. అన్ని సౌఖ్యాలు అగ్గలంగా అనుభవించాల్సిన రోజుల్లో ఆమెకు దుర్భరమనోవేదన ఎక్కువైయింది. కమల భవిష్యత్తును గూర్చి పట్టపగలే కలలుకంటూవుంది. అతి బాల్యవివాహం చేసిన తలిదండ్రుల్ని ఒక్కొక్కమారు దూషించేది. ఆమెకు ఒక్కొక్కప్పుడు రాత్రివేళ పక్కమీద పడుకున్న చాలాసేపటికి గాని నిద్రపట్టేదికాదు. భరించరాని బాధ—తీరలేని కొరత- ఆమెలో ఉద్భవించినై. యీవైధవ్యపు శరీరం యీలోకంలో వృద్ధిపొందడం సుఖలేశమని గ్రి